# ఈ నేరం ఎవరిది?

## యం.కె.వి.శాస్త్రి



రాత్రి ఎనమిదిన్నరకి క్లినిక్ మూసేసి వెళ్ళి పోదామనుకుంటుండగా ఒక ఇరవై యేళ్ళ యువకుడు బెదురుగా లోపలికి వచ్చి "నమస్తే డాక్టర్" అన్నాడు.

నేను చిరునవ్వు నవ్వి కూర్చోమని కుర్చీ చూపించాను. చూడ్డానికి అందంగా, దర్పంగా స్థితిమంతుడిలా కనిపిస్తున్నాడు. కానీ ముఖంలో ఏదో ఆందోళన, కంగారు, గాభరా, తడబాటు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కుర్చీలో అసహనంగా కూర్చున్నాడు.

"చెప్పండి! ఏమిటీ మీ సమస్య?" అన్నాను లాలనగా.

"డాక్టర్! నాకు ఒంట్లో బాగాలేదు, జ్వరం రెండు రోజుల్నించి."

మౌనంగా వింటున్నాను.

"కొద్దిరోజుల కిందట స్నేహితుల బలవంతంతో ఒక అమ్మాయితో..."

"మీ సమస్య నాకు అర్థమైంది. ఇందులో మీరు మొహ మాటం పడవలసిన అవసరం లేదు. వివరంగా చెప్పండి."

పేషెంటుని ఆందోళనకి గురిచేయడం నాకు ఇష్టం ఉండదు.

ఇప్పుడు కాస్త ధైర్యంతో అన్ని విషయాలు సమస్యలు వివరించాడు. ముందుగా జ్వరం చూశాను. లోపలికి తీసుకువెళ్ళి పరీక్ష చేసి రోగనిర్ధారణ చేసుకున్నా.

"మీ పేరు, అడ్రసు చెప్పండి" అన్నాను.

"విజయకుమార్"!

ఇది మారుపేరని నా అనుమానం. మిగిలిన వివరాలు కూడా నిజం కావని నాకు అనిపించింది.

ఇంజక్షన్ ఇచ్చి, నా దగ్గరున్న మందులు కేప్సూల్స్ ఇచ్చి ఎలా వాడుకోవాలో చెప్పి "మళ్ళీ ఎల్లుండి రండి" అన్నాను.

ఫీజు చెల్లించి నమస్కరించి వెళ్ళిపోయాడు.

"వ్యభిచారం యువతని నరకకూపానికి తీసుకుపోతోంది" అనుకున్నా స్వగతంలా.

పది రోజుల

ట్రీట్‌మెంటు తరువాత ఆ యువకుడు ఆరోగ్యవంతుడయ్యాడు.

యం.డి. అయిన తరువాత కొంతమంది స్నేహితుల సలహాతో సంవత్సరం కిందట 'హబ్సిగుడా'లో క్లినిక్ ప్రారంభించాము.

నెమ్మదిగా నా ప్రాక్టీస్ పెరిగింది. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట, తిరిగి సాయంత్రం నాలుగున్నర నుంచీ రాత్రి తొమ్మిది వరకు క్లినిక్‌లో ఉంటా. నాకు సహాయంగా ఒక సిస్టర్. ఆమె రాత్రి ఎనిమిదింటికి వెళ్ళిపోతుంది.

ఒక నెల తరువాత రాత్రి తొమ్మిదింటికి మళ్ళీ వచ్చాడు విజయకుమార్. ఈసారి ఎంతో ధైర్యంగా, నిర్భయంగా లోపలకి వచ్చాడు.

మళ్ళీ .పాత సమస్యే. నాకు కోపం చికాకు కలిగేయి. అయినా నేను నా వృత్తి ధర్మం నేను నిర్వర్తించాను. మళ్ళీ పది రోజుల ట్రీట్‌మెంటు.

సిఫిలిస్, గనేరియా, అతన్ని, అతని ఆరోగ్యాన్ని పీల్చి పిప్పి చేసేశాయి.

మళ్ళీ రెండు నెలల తరువాత వచ్చాడు అతను. ఎప్పుడూ రాత్రే వస్తాడు. ఆ సమయంలో నేను ఖాళీగా ఉంటాను. క్లినిక్‌లో ఎవరూ ఉండరు.

ఈసారి చిక్కి శల్యమై శవంలా తయారయ్యాడు. ముఖంలో ప్రేతకళ. వెనకటి అందం, దర్జా, ఠీవి, ఉషారు ఇప్పుడు మచ్చుకి కూడా లేవు.

వస్తూనే "డాక్టర్‌గారూ! నన్ను మీరే కాపాడాలి. ఇకముందు బుద్ధిగా ఉంటానని ప్రమాణం చేసి చెప్తున్నాను. ఎంత సొమ్ము ఖర్చయినా ఫరవాలేదు. నా ఆరోగ్యం బాగుపడాలి!" అన్నాడు

శ్మశాన వైరాగ్యం. ప్రసూతి వైరాగ్యంలాగ, వ్యభిచార వైరాగ్యం కూడా ఉంటుందనిపించింది నాకు ఆ క్షణంలో..

అతనికేసి తీక్షణంగా, కోపంగా చూశాను.

చటుక్కున జేబులోంచి, వంద రూపాయల నోట్లు బ్యాంక్ బండిల్ నా టేబుల్ మీద పెట్టాడు.

"నెల రోజుల నుంచి జ్వరం తగ్గటం లేదు. విపరీతమైన నీరసం, నిస్సత్తువ, తల తిప్పడం, ఏకాగ్రత కోల్పోవడం మానసిక ఆందోళనలతో నా జీవితం దుర్భరంగా తయారైంది. శారీరకంగా మానసికంగా కుమిలిపోతున్నా, నాకు మీరే దిక్కు" విజయకుమార్ గొంతు బొంగురు పోయింది.

నాకు తెలిసిన డయాగ్నిటిక్ సెంటర్లో, అవసరమైన రకరకాల పరీక్షలు చేయించాను.

నా అనుమానం నిజమైంది. అతనికి హెచ్.ఐ.వి. పోజిటివ్ వచ్చింది రిపోర్టులో.

ఆ విషయం అతనికి కాస్త చూఛాయగా తెలియజేశాను. తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించి కాస్త ధైర్యం కలిగించాను.

అతన్ని చూస్తే నిజంగా నాకు జాలి,కనికరం, కోపం, అసహ్యం, రోత అన్నీ కలిగాయి. అతని పరిస్థితికి కొంచెం విచారం కూడా కలిగింది.

"చూడు కుమార్! ఇంత చిన్న వయసులో నీకు ఆడవాళ్ళ పిచ్చి ఎలా కలిగింది. నీ వయస్సు వాళ్ళు ఇంకా చదువులతో సతమతమౌ తుంటారు," అన్నాను లాలనగా.

కుమార్ ఏడుపు మొదలు పెట్టాడు. బావురుమంటూ, కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నాడు. చాలాసేపు తరువాత కొంచెం తేరుకుని తరువాత అతని నుంచి ఎన్నో విషయాలు ఆశువులా బయట పడ్డాయి.

ఈసారి నిర్ఘాంతపోవడం నా వంతు అయింది. నాకు పిచ్చెత్తి పోయినట్టయింది.

సడన్‌గా బైటకి వెళ్ళి పావుగంట తరువాత వచ్చాను. కుమార్ అలాగే జీవచ్ఛవంలా కూర్చుని ఉన్నాడు.

షాపు కుర్రాడు తీసుకు వచ్చిన కూల్‌డ్రింక్ తాగమని చెప్పాను.

"నువ్వు నిబ్బరంగా ఉండు. నేను నీకు చక్కటి ట్రీట్‌మెంటు ఇస్తాను. నువ్వు తప్పకుండా కోలుకుంటావు. మామూలు మనిషివి అవుతావు" అంటూ ధైర్యం చెప్పాను.

"కుమార్! చాలా రాత్రయింది. రేపు రా!" అంటూ అతన్ని పంపించేశాను.

గంట తరువాత నా స్నేహితుడు వచ్చి, "ఇదిగో నీవు అడిగిన అడ్రస్సు. ఆ అబ్బాయిది గాంధీనగర్. ఇదిగో ఇందులోఅతని తండ్రిపేరు, ఫోన్ నంబర్ అన్నీ

## మరో సింగిల్ సాంగ్‌లో రాశి!

*భారీ అందాల భామ రాశి లేదు లేదంటూనే మరో సింగిల్ పాటలో డ్యాన్స్ చేయబోతోందట. స్నేహ హీరోయిన్‌గా చేస్తున్న ఈ సినిమాకి రాశి చేయబోయే పాటే హైలెట్ కాబోతోందని సినీ వర్గాల ఉవాచ. "గతంలో మొహమాటానికి చేశాను కానీ, ఇక సింగిల్ పాటలో కనిపించనే కనిపించనని" చాలా ఇంటర్వ్యూల్లో చెప్పిన ఈ తమిళ మంత్ర మళ్ళీ తన భారీ అందాలను కనువిందు చేయబోతోందట.*






**"జగమే మాయ - బ్రతుకే మాయ" అని ఎప్పుడనిపిస్తుంది?**

తాను ప్రేమించిన "పిల్ల", ప్రక్కింటి కుర్రాడితో లేచిపోయినప్పుడు!

✳ ✳ ✳

**"తల్లిదండ్రులు" దేనికి?**

"ఆస్తులు" కూడబెట్టి అందించడానికి!

✳ ✳ ✳

**"కారగాని భర్త" అంటే...?**

శ్రీమతి "పాలగ్లాసు"తో వచ్చేసరికి "గుర్రుపెట్టి" నిద్రపోయేవాడు!

✳ ✳ ✳

**కొన్ని సినిమాల్లో హీరో-హీరోయిన్ల "జోడీ" ఎలా ఉంటుంది?**

హీరోకి "యాభై ఆరూ" హీరోయిన్‌కి "పదహారూ"!

✳ ✳ ✳

**ఒంటిమీద "వీసం" ఎత్తు కూడా "బంగారం" లేని "స్త్రీ" పేరు ఏమై ఉంటుంది?**

"కనక మహాలక్ష్మి"!

✳ ✳ ✳

**పోటీలలో "బహుమతులు" ఎవరికి లభిస్తాయి?**

"నిర్వాహకుల" తాలూకు మనుషులకి!

✳ ✳ ✳

**హీరోయిన్ల పాలిట "కొంగు బంగారం" ఏది?**

"ఎక్స్‌పోజింగ్"!

✳ ✳ ✳

**"జీతాలు" ఆలస్యమైనా కంగారు పడని "ఉద్యోగులు" ఎవరు?**

"జీతం" కన్నా "లంచం" ఎక్కువ పొందేవాళ్ళు!

✳ ✳ ✳

**"వైరాగ్యం" ఎప్పుడు కలుగుతుంది?**

"శ్మశానం"లో ఒంటరిగా కూర్చున్నప్పుడు!

✳ ✳ ✳

**"బ్రతుకు" "చేదుగా" ఎప్పుడు అనిపిస్తుంది?**

వరుసగా, వారం రోజులు "కాకర కాయ కూర" తిన్నప్పుడు! ✱

ఉన్నాయి".

"గుడ్! వెరీ మెనీ థ్యాంక్స్! విషయం తరువాత చెప్తాను. రమ్మనమని ఫోన్ చేయగానే వచ్చి, రహస్యంగా ఆ కుర్రాణ్ణి వెంబడించి, చాలా విషయాలు సేకరించావు. నీ మేలు మర్చిపోను" అన్నాను నా స్నేహితుణ్ణి సాగనంపుతూ.

ఆ రాత్రంతా నాకు చాలాసేపు నిద్రపట్ట లేదు.

కుమార్ చెప్పిన విషయాలు నాకు చాలా ఆశ్చర్యం, అమానుషం, రోత, జుగుప్స కలిగించాయి.

"ఈ నేరం అతని తల్లి తండ్రులది. ముమ్మాటికీ వారిదే!" అని నిర్ధారించుకున్నా.

ప్రతిరోజూ రాత్రి మేడమీద వాళ్ళ గదిలో తన తల్లితండ్రులు విచ్చలవిడిగా జరుపుకునే శృంగార రతికేళి ఒకసారి కుమార్ కళ్ళబడింది.

ఒంటిమీద స్పృహ లేకుండా, తాగిన మత్తులో మునిగి తేలుతూ, దిగంబరంగా నీలిచిత్రాలు చూసుకుంటూ రతిక్రీడలు సలుపుకుంటుంటే అది కుమార్ వినోదంగా, ఆనందంగా చూసి ఆనందించాడు. అది దినచర్యగా మారింది.

తల్లితండ్రులను ఆ విధంగా చూడడం తప్పు, నీచం అనుకోలేకపోయాడు.

ఆ దృశ్యాలు, పశువుల్లా చేసుకోనే ఆ వికారచేష్టలు అతన్ని రెచ్చగొట్టాయి. శారీరక సుఖాన్ని కోరుకునేలా చేశాయి.


డబ్బుకి లోటులేని జీవితం. ఆ డబ్బే అతన్ని నరకకూపంలోకి నెట్టింది. ఫలితంగా, ఈ దారుణ, మరణ స్థితికి చేర్చింది.

మర్నాడు ఉదయం ఫోన్ చేసి కుమార్ తల్లితండ్రులని రహస్యంగా మా ఇంటికి పిలిపించాను. విషయం వివరించాను. బాధ్యత మరచి, వయసులో ఉన్న పిల్లలు ఇంట్లో ఉండగా పశువుల్లా ప్రవర్తించినందుకు నిందించాను.

వాళ్ళు సిగ్గుతో తలలు వంచుకున్నారు.

ఇరుకు గదుల్లో కాపురాలు, బాధ్యతలు మరిచిన తల్లితండ్రులు, వయస్సులో ఉన్న పిల్లలను వదిలేసి వాళ్ళ ప్రత్యేక గదుల్లో దూరి కాపురాలు చెయడంవల్ల పిల్లలకు సెక్సు కోరికలు రాక ఏం చేస్తాయి?

కన్న పిల్లల ముందే ముస్తాబులు చేసుకుని భర్తతో గదుల్లో దూరడం కూడా తప్పే. నవ వధూవరుల్లా, తొలిరాత్రిలా గడిపే తల్లి తండ్రులు, యువతని పరోక్షంగా లైంగిక తలంపులు కలిగిస్తున్న ఈ పద్ధతి మారాలి.




సినిమాలు, అందులోని సన్నివేశాలు, నీలిచిత్రాలు, యువతని రెచ్చగొట్టే వాల్‌పోస్టర్లు, ఇది ఎక్కడ నుంచి దిగుమతి అయిన సంస్కృతి.

ఈ నేరం ఎవరిది, వ్యక్తులదా? వ్యవస్థదా? ✱